ప్రభాకర్‌కు ఆడవాళ్ళంటే ఎలర్జీ, జుగుప్స.

పాతికేళ్ళ వయస్సుకే ఉద్యోగి కూడా అయిన ప్రభాకర్ వస్తూ పోతున్నప్పుడు ఎవరైనా ఆడవాళ్ళు ఎదురైతే తలొంచుకొని వెళ్ళిపోతాడు. దూరం నుంచయినా దొంగచూపులు కూడా చూడడు. ఎంత అందగత్తె అయినా ప్రభాకర్ చూపుల్ని ఆకర్షించలేదు. ఎవరైనా ఎప్పుడైనా హఠాత్తుగా పలకరించినా నేల చూపులు చూస్తూ జవాబుగా ఏదో గొణిగి చకచకా వెళ్ళిపోతాడు.

ఆడవాళ్ళ నుంచి ప్రభాకర్ అంత దూరంగా ఉండడానికి అతని కుటుంబ సభ్యులే కారణం. పాతికేళ్ళుగా అతని తండ్రి, తల్లి, అక్క అరుణ, చెల్లెళ్ళు ప్రసూన, జానకి అతనిలో స్త్రీ పట్ల భయాన్ని జుగుప్సని పెంచి పోషించారు.

ప్రభాకర్ తండ్రి కుమారస్వామి ఓ గవర్నమెంటు డిపార్ట్‌మెంట్‌లో యుడిసిగా పని చేస్తున్నాడు. తన నెవ్వరూ గుర్తించకూడదన్నట్లు ఓ మూలగా రహస్యంగా బ్రతికేయ్యాలన్న తత్వం ఆయనది. ఏ చిన్న సమస్యను ఎదుర్కోవాల్సి వచ్చినా భయంతో తల్లడిల్లిపోతాడు. మొదటిసారి భార్య గర్భవతి అయినప్పుడు మగపిల్లాడు పుట్టాలని ముక్కోటి దేవతలకు మొక్కుకున్నాడు. గుళ్ళలో అర్చనలు చేయించాడు. అయినా ఆడపిల్లే పుట్టింది.

ఏ అమెరికావాడో దేశాన్నంతా వదలి సరాసరి తనమీదే క్షిపణులు ప్రయోగించినట్లు కుళ్ళి కుళ్ళి దుఃఖించాడు... గోడు గోడున ఏడ్చాడు. ఓదార్చిన వాళ్ళ దగ్గర - "మొదటి బిడ్డ మగాడయితే తరువాత ఎంద రాడపిల్ల లయినా భయపడేవాణ్ణి కాను" అని వాపోయాడు.

రెండోసారి అబ్బాయి పుట్టాడు.

కుమారస్వామి తేలిగ్గా నిట్టూర్చాడు. తన సమస్త బాధ్యతలకు, సమస్యలకు పరిష్కారం దొరికినట్టు తృప్తి చెందాడు. అప్పట్నుంచి ఇంటి విషయాలు పూర్తిగా పట్టించుకోవడం మానేశాడు. ఇక పిల్లల చదువుసంధ్యలు, పెళ్ళి పేరంటాలు, సొంత ఇల్లు, పొదుపు జాగ్రత్తలు లాంటి దీర్ఘకాలిక బాధ్యతల్ని గాలికి వదిలేసి పూర్తి స్థాయిలో విశ్రాంతి తీసుకోవడం ప్రారంభించాడు.

సాధారణంగా ఇంట్లో ఎవ్వరూ ఏ పనీ కుమారస్వామికి చెప్పరు. చెప్పినా చెయ్యడని, చేసినా సణుగుతూ గొణుగుతూ హింసిస్తాడని అందరికీ తెలుసు. ఇక ఎప్పుడైనా తప్పనిసరై చెబితే వెంటనే ముఖం చిరాగ్గా పెట్టి - "ఒరే ప్రభాకరం" అని గావుకేక వేస్తాడు. అంతే... ఇక కిమ్మనకుండా ఊరుకుంటాడు. తరువాత ప్రభాకర్ పరిగెత్తుకు రావడం, ఏవిటి అని అడగడం పక్కనున్న వారెవరో ఆ పని అతనికి చెప్పడం జరుగుతుంది.

అలా ప్రతి చిన్న పని కొడుక్కి బనాయించడం పాతికేళ్ళుగా ఆచరిస్తున్నాడు కుమారస్వామి.

ప్రభాకర్ తల్లి పార్వతమ్మ. ఆమె ఆధునిక అసూర్యం పశ్య. ఆమె రోజుకి ఇరవై నాలుగ్గంటలూ వంటింట్లోనే ఏదో చేస్తూ ఉంటుంది. ఇక సూర్యుడే ఎప్పుడైనా ఆమెను చూడాలని వంటింట్లోకి తొంగి చూసినా కనిపించదు. దట్టమైన పొగలో ఆమెను చూడలేక పొగా సూర్యభగవానుడికే కళ్ళు మండి ఊపిరాడక పారిపోతాడు. సైనికులు కందకాల్లో, బురదలో, ఇసుకలో బ్రతకడానికి అలవాటు పడినట్లుగా ఆమె వంటింట్లోనే బ్రతకడానికి అలవాటు పడింది. ఇప్పటికీ కట్టెల పొయ్యి మాత్రమే ఆమె వంటకు సాధనం. ఆ పొగలో, ఆ వేడి సెగలో గడిపి గడిపి వాడిలిపోయిన వంకాయలా, బేలుగా పెద్దమంద్రగబ్బకు మనిషి వేషం వేసినట్లుంటుంది. కాని ఆమె కప్పలా ఉభయచరం కాదు. వంట గది వదిలితే ఊపిరాడదు పార్వతమ్మకు.

విశేషం ఏమిటంటే స్త్రీగా ఆమె ఇంత హేయమైన స్థితిలో ఉన్నా ఆమె ముఖం ఎప్పుడూ తృప్తితో కళకళలాడుతుంటుంది. అజ్ఞానంలో గొప్ప ఆనందం ఉందన్నట్లు ఆవిడకు కొన్ని స్థిరమైన అభిప్రాయాలున్నాయి. తనంత చక్కగా గృహస్థ ధర్మం నిర్వహించే ఆడది ఆ వీధిలో మరొకరు లేరు. తను చేసినంత భక్తిగా పూజా పునస్కారాలు చేసేవాళ్ళు, వ్రతాలు, నోములు పట్టేవాళ్ళు కూడా ఎవ్వరూ లేరు. తనకు అత్యంత గర్వకారణం తన పిల్లలు... ప్రభాకర్‌లా ఉత్తముడైన కొడుకు గాని, తల్లికి చేదోడు వాదోడుగా ఉంటూ ఇంటి పనులన్నీ చక్కగా చేస్తూ వినయవిధేయతలు గల కూతుళ్ళు గాని ఎవరికీ లేరు.

ఈ అభిప్రాయాలు ఆమెకు ఎంతో కిక్ ఇస్తుంటాయి. వీటిని తప్పుగా చెప్పి అంగీకరింపజేసే ధైర్యం, చెయ్యగల దమ్ము ఎవ్వరికీ లేవు. వలెంతినా తెరిష్కోవా వచ్చి వాదించినా, చంద్రుడు దేవుడేనని పార్వతమ్మ బల్ల గుద్ది వాదించి వలెంతినానే ఓడించగలదు.

ప్రభాకర్ అక్క వీర వెంకట అరుణకుమారి ఉరఫ్ అరుణ. చెల్లెళ్ళు సత్య వెంకట ప్రసూన, సూర్య సుందర జానకి లక్ష్మి ఉరఫ్ జానకి, తండ్రి ఎస్కేపిస్టు ధోరణిని, తల్లి మూర్ఖత్వాన్ని పరిపూర్ణంగా ఒంట బట్టించుకున్నారు.

అందరిలోకి ప్రభాకర్ వేరుగా ఉండటం విశేషమే. అయితే అది సహజ పరిణామం. వాళ్ళందరూ ఇంట్లో ఓ మగవాడిగా ప్రభాకర్‌ను పొత్తిగుడ్డల్లో ఉన్నప్పటి నుంచే ప్రత్యేకంగా చూడడం ప్రారంభించారు. కుమారస్వామి ప్రభాకర్‌ను తన బాధ్యతల్ని భరించే వాడిగానూ, మిగతా ఆడవాళ్ళంతా తమ స్త్రీత్వాన్ని కాపాడి తమకు ఉన్నత జీవితాలను, స్థాయిని కల్పించే మగదిక్కుగా భావిస్తూ అతన్ని వేరుగా చూసేవారు.

దాంతో ప్రభాకర్‌లో మానసిక ఒంటరితనం. మిగతా వాళ్ళనుంచి కాస్త దూరం ఏర్పడ్డాయి.


చిన్నప్పట్నుంచి అరుణ ప్రభాకర్‌ను తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా శాసించేది. అతన్ని జాగ్రత్తగా చూసుకోవాలన్న భావంతో తను చెప్పినట్లల్లా అతను చెయ్యాలని చెప్పేది. తల్లిదండ్రులు కూడా ఆమెనే సమర్థిస్తూ మురిసిపోయేవారు. "అరుణ వాణ్ణి చక్కగా ఆడిస్తోంది" అనేవారు. దాంతో అరుణ వల్ల కలిగే ఇబ్బందుల్ని ప్రభాకర్ బయట పెట్టలేకపోయేవాడు. మూగగా ఉండిపోయేవాడు. తరువాత పుట్టిన ఇద్దరూ ఆడపిల్లలే కావడంతో మెజారిటీ వాళ్ళ దయ్యింది. ముగ్గురూ కలిసి ప్రభాకర్ ప్రతి చర్యను వ్యాఖ్యానించడమో, అడ్డుకోవడమో చేస్తుండేవారు.

తరతరాలుగా రక్తంలో జీర్ణించుకుపోయిన స్త్రీ పురుష భేదంతో ముగ్గురూ కలిసి మెతకవాడైన ప్రభాకర్‌ను రకరకాలుగా 'ఆడిస్తూ' ఆనందించేవారు. విశేషం ఏమంటే వాళ్ళు పెట్టే ఇబ్బంది గాని, వాళ్ళతో కలవలేని అనీజీ గాని ప్రభాకర్ స్పష్టంగా చెప్పడానికి అందేది కాదు... దాంతో అతను తన మనుగడ కోసం ఇంట్లోంచి బయటకు పోవడం అనివార్యమైంది. ఇక వాదించి పోట్లాడి గెలిచే తత్వం అతనికి పట్టుబడలేదు.

అయితే ప్రభాకర్ పలాయనవాది కాదు. వాళ్ళతో కలసిమెలిసి ఉండలేక బయటకు పోయేవాడే గాని ఇంటి బాధ్యతలు, తన కర్తవ్యం, తన బ్రతుకు జాగ్రత్త అతనికి స్పష్టంగా తెలుసు. ఇంట్లో ఎన్నో పనులు చేసేవాడు. వీలయినంతవరకూ తోడబుట్టిన వాళ్ళతో వాదనలు రాకుండా పని అయిన తక్షణం బయట కొచ్చేవాడు - స్నేహితులతో ఆడేవాడు - పాడేవాడు.

ఇంట్లో మాత్రమే అతను ముభావంగా





# దండోపాయం

మత్తి భానుమూర్తి

ఉంటున్నాడని, తామంటే అతనికి ఎలర్జీ అని గ్రహించగల వివేకం గాని, పరిశీలనా దృష్టి గాని మిగతా వారెవ్వరికీ లేవు. తమ పట్ల ప్రభాకర్ నిర్లిప్తంగా ఉండడానికి కారణం అతను మితభాషి అని వాళ్ళు మురిసిపోయేవారు... వాళ్ళతో వాదనకు దిగకుండా ఉండేందుకుగానూ అన్నీ అమరుస్తుంటే "తోడబుట్టిన వాళ్ళంటే పెబ్బిగాడికి ఎంత ప్రేమో" అని తల్లి మురిసిపోయేది.

అయితే ప్రభాకర్ అంటే అంత ప్రాణం పెడతారు. అసలు అతను ఇంట్లో ఉంటే అందరూ ఎంతో తన్మయత్వంగా అతని వంకే చూస్తారు. అతనితో కల్పించుకొని మాట్లాడడానికి అక్కా చెల్లెళ్ళు ఉత్సాహంతో ఉంటా రెప్పుడూ...

"నాకు ఎర్ర రిబ్బన్లు కావాల్రా పెబ్బీ !" అంటుంది అరుణ. ప్రభాకర్ తల ఊపుతాడు. ఆమె సంతోషిస్తుంది. ఆ వెంటనే ప్రసూన అందుకుంటుంది - "ఒరే అన్నయ్యా... నాకు కాటుక అయిపోయిందిరా."

"సాయంత్రం తెస్తాలే" అంటా డతను ముక్తసరిగా.

"అన్నయ్యా నాకు గాజులు తెచ్చిపెడతానన్నావు గదరా" అంటుంది గారంగా జానకి.

కళ్ళు మునుకొని - "ఇవ్వాళ తెస్తానమ్మా... మర్చిపోయాను" అంటాడు.

ఇలా అన్నను అడగడం అతను వెంటనే సమకూరుస్తా ననడం వాళ్ళ కెంతో ఆనందా న్నిచ్చే అంశం.

ఈ సంభాషణ చెవిలో పడ్డ కుమారస్వామి, పార్వతమ్మ కొడుకు వంక ఎంతో అభిమానంతో చూనుకుంటారు.

ఆ సోదరీమణులు అతని బట్టలు చక్కగా ఉతుకుతారు. ఇస్త్రీ చేస్తారు. అతని పుస్తకాలు, టేబుల్ నీటుగా ఉంచుతారు.

వాళ్ళు చూపే అభిమానం ప్రభాకర్‌ను అప్పుడప్పుడు కదిలిస్తుంటుంది. అలాంటి టైంలోనే వాళ్ళను గురించి ఆలోచిస్తుంటాడు. ఆ ఆలోచనతోనే వాళ్ళ గురించి తల్లిదండ్రుల దగ్గర ఓ మాట నోరు జారి తరువాత గట్టిగా చెంపలు వేసుకున్నాడు.

'పెద్ద మనుషులు' కాగానే వాళ్ళ చదువు అర్ధాంతరంగా మానిపించి, హడావిడిగా అవసరం లేకపోయినా ఓణీ వేయించి లోన కూర్చోపెట్టడం ప్రభాకర్‌కు నచ్చలేదు. అలా చదువు మాన్పించటం అతనికి ఇష్టం లేకపోయింది. చదువుకుంటే వాళ్ళు మంచి ఆలోచనలతో బాగుపడతారని అతనికి ఏ కోశానా నమ్మకం లేదు. కాని బయటకు వెళ్ళడంవల్ల కొన్ని శుభ్రంగా ఉంటారని అతని ఆశ. చింపిరి జుత్తుతో, పేలు కుక్కుకుంటూ, బట్టలు అస్తవ్యస్తంగా కట్టుకొని ఎప్పుడూ పిచ్చి చూపులు చూస్తూ, వెకిలి నవ్వులు నవ్వుతూ ఏ చిన్న విషయం దొరికినా చిలవలు పలవలుగా కబుర్లు చెప్పుకుంటూ, హఠాత్తుగా గిల్లికజ్జాలతో మొదలై కొట్టుకొని రక్కుకొనే ఆ ముగ్గురిని చూస్తే ప్రభాకర్‌కు కడుపులో వికారంగా ఉండేది. కొన్ని చదువుకుంటే కట్టు, బొట్టు అయినా మారతాయని అతను ఆశించాడు.

ఆఖరి చెల్లెలు జానకి చాలా చురుకైన పిల్ల. అల్లరిలోనూ చురుకే గాని చదువులో మంచి మార్కులు తెచ్చుకొనేది. టెన్త్ క్లాస్ పరీక్షలకు ముందు జానకి పెద్దమనిషి అయ్యింది. సంగతి తెలియగానే కుమారస్వామి, పార్వతమ్మ ముందు దిగాలు పడిపోయారు.

మరో కూతురు గుండెలమీద కుంపటి అయ్యిందని, వారి అభిప్రాయం.

జానకి సన్నగా, పొడుగ్గా, బక్కపలచగా ఉండేది... వయసు వచ్చింది గాని తగిన శారీరక ఆకృతి పెరగలేదు.

పెద్దమనిషి అవగానే ఆమె కో ఓణీ కట్టబెట్టి ఇంట్లో కూర్చోబెట్టారు. ఇక జానకి కూడా మూల కూర్చొని మొగుడి కోసం ఎదురుచూసే అక్కల్లో చేరిపోయిం దనిపించింది ప్రభాకర్‌కు.

కాని జానకికి చదువుమీద విపరీతమైన ఆసక్తి ఉంది.

చదువుకుంటానని, కనీసం టెన్త్ క్లాస్ పరీక్షలు రాస్తానని అడిగింది జానకి. అందరితో పాటు ప్రభాకర్ కూడా ఆశ్చర్యపోయాడు.

'ఇది ఇంట్లో తప్పబుట్టింది' అని అందరితో పాటు అతనూ అనుకునాడు.

"హవ్వ... సిగ్గూ ఎగ్గూ లేకుండా పెద్దమనిషయ్యాక కూడా స్కూలు కెళతావా! ఎందు కొచ్చిన చదువులే... రేపు అందరిలాగే అంట్లు తోమాల్సిందే కదా! చదువు నీకు కూడు పెడుతుందా, గుడ్డ పెడుతుందా!" అంటూ పార్వతమ్మ విరుచుకుపడింది.

"అక్కల్ని చూసి బుద్ధి తెచ్చుకో" అని హితబోధ చేసింది.

అయినా జానకి ఏడుస్తూనే ఉంది. జానకికి చదువు అందులో గల మాధుర్యం అప్పుడప్పుడే అర్థమౌతున్నాయని ప్రభాకర్ గ్రహించాడు.

అతనికి చెల్లెలలా చదువుకుంటానని కోరడం ఎంతో నచ్చింది.

మిగతా ఇద్దరిలా కాక జానకి చదువుకుంటానని తనకు తానుగా కోరుతోంది కాబట్టి చదివించటం తప్పులేదని అతను భావించాడు.

అయితే చదువు సంగతలా ఉంచి అసలు బయటకు వెళ్ళడమే తప్పుగా తల్లి చిత్రించి తిట్టడం అతనికి నచ్చలేదు.

చిన్న చెల్లికి సపోర్టిచ్చి స్కూలుకి పంపాలని నిశ్చయించుకున్నాడు ప్రభాకర్.

ఎప్పుడూ మౌనంగా ఉండి తన అభిప్రాయాలు ప్రకటించని ప్రభాకర్ మొదటిసారి గళం విప్పి చిన్నసైజు తిరుగుబాటు సృష్టించాడు.

"జానకి చదువుకుంటానంటోంది కదా... చదివించకూడదా నాన్నా !" అన్నాడు తండ్రితో.

అంతే... అగ్నిపర్వతం బద్దలైందా ఇంట్లో. తండ్రి తిట్టరాని తిట్లు తిట్టాడు. పార్వతమ్మ ఎవరో మనిషి చచ్చిపోయినట్లు శోకాలు పెట్టి ఏడ్చింది. అరుణ, ప్రసూన మౌనంగా దుఃఖించారు.

"ఆడవాళ్ళు చదువు లంటూ రోడ్ల వెంట తిరగడం మన ఇంటా వంటా లేదు."

"అసలు చిన్నప్పుడే పెళ్ళిళ్ళు చేస్తే ఇల్లాంటి ప్రశ్నలు రావు."

"ఇంకా చదివిస్తే ఇంకా ఎక్కువ చదివిన వాణ్ణి తేవాలి... తెస్తావా?"

"శుబ్బరంగా ఇంటిపట్టున ఉండి వంటా వార్పూ నేర్చుకుంటే పెళ్ళిచూపులకి ఉపయోగపడుతుంది గాని చదు వెందుకు?"

"ఆడవాళ్ళు చదువులని, ఉద్యోగాలని ఎగబడబట్టే మగాళ్ళు గోళ్ళు గిల్లుకుంటూ కూర్చుంటున్నారు..."

"అది అక్కల్లాగే సంసారపక్షంగా ఉండడం నీ కిష్టం లేదేమిట్రా !"

"అదంటే చిన్నపిల్ల. ఏదో అడిగింది... పెద్దోడివి, మగవాడివి నీకు తెలియదురా?"

"ఇప్పుడు ఒక ఓణీ, ఓ రిబ్బను అంటోంది. రేపు రోజు కో చీర, రోజు కో బొట్టు అంటుంది."

ఆవేశంతోనూ, ఉద్వేగంతోనూ, బాధతోనూ ఊగిపోయాడు ప్రభాకర్... ఎవ్వరినీ ఏమీ అనలేదు. గబగబా బయటకొచ్చి సైకి లేసుకొని ఊరు చివరికి పోయి చెంపలేసుకున్నాడు.

'ఇక నా వల్ల కాదు. ఈ అజ్ఞానం, ఈ కుళ్ళు ఇలా తరతరాలుగా సాగిపోవాల్సిందే... ఎవరూ ఆడదాన్ని బాగుచెయ్యలేరు... ఛ...' అనుకున్నాడు బాధగా.

అంత ఆ అమ్మాయే చెప్పింది గడగడా. చెప్పి ఫ్రెండ్లీగా నవ్వి - "ప్లీజ్" అంది.

సైకిల్ ఓ పక్కగా పెట్టి గబగబా వచ్చి కింద పడి ఊరంత వినిపించేలా ఏడుస్తోన్న ఆ 'రాకాసి పిల్ల'ను ఓ రెక్క ఒడిసి పట్టుకున్నాడు ప్రభాకర్.

ఆమె మరో పక్క పట్టుకుంది. ఇద్దరూ పట్టుకొని ఎప్పుడైతే లాక్కుపోవడం ప్రారంభించారో ఆ 'రాకాసి పిల్ల' ఏనుగు బలంతో గిలగిలా కొట్టుకోవడం ప్రారంభించింది. ఇద్దరూ ఆ పిల్ల అల్లరిని ఆపలేకపోతున్నారు. ప్రభాకర్ కైతే ఇలాంటివి తెలియకపోవడంతో మరీ కొత్తగా ఉంది.

ఆ అమ్మాయి మాత్రం గట్టిగా పట్టుకుని - "వదలకండి... అలాగే గట్టిగా పట్టుకోండి" అని అరుస్తోంది.

అయితే విచిత్రంగా స్కూలుకు దగ్గరగా వెళ్ళినకొద్దీ ఆ పిల్ల అల్లరి తగ్గిపోయింది. స్కూలుకు చేరేసరికి అసలు అల్లరి తెలియని 'గుడ్ గాల్'గా మారిపోయింది.

విపరీతంగా ఆశ్చర్యపోయాడు ప్రభాకర్.

"ఇప్పుడు ఏడుపు మానేసిం దేవిటండీ" అన్నాడు అప్రయత్నంగా.

ఆ అమ్మాయి నవ్వి - "స్కూలు దగ్గర కొచ్చిందిగా... ఏడిస్తే మాస్టారు మెత్తగా నలుగు పెడతారని దానికి తెలుసు" అంది.

మరీ ఆశ్చర్యపోయాడు. 'ఔరా' అనుకున్నాడు.

అప్పుడు స్ఫురించిం దతనికి.

"ప్రభాకర్." టక్కున చెప్పాడు. మళ్ళా పెదాలు బిగుసుకుపోయాయి.

మళ్ళీ నవ్వి... "థాంక్సండీ... బై... సీ యు..." అని కదిలింది. తల తిప్పి ఆమె వైపు చూశాడు.

అతని వంకే సూటిగా చూసి నవ్వి కదిలింది.

అలా నిలబడిపోయాడు.

ఆమె వెళ్ళిపోయింది.

రెండు నిముషాల తరువాత గాని అతని కాళ్ళు, చేతులు స్వాధీనంలోకి రాలేదు.

ఓ అమ్మాయి... తన పెద్ద చెల్లెలు వయస్సు గలది - పరాయి మగాడితో ఇలా ఎలాంటి ఇన్‌హిబిషన్స్ లేకుండా తోటి మగాడిలా కళ్ళలోకి సూటిగా చూస్తూ మాట్లాడగలగడం అతనికి ఊహాతీతం.

ఈ సంఘటన అతనిలో విపరీతమైన మార్పుల్ని తెచ్చింది. ఆ రోజంత ఏవిటో పరధ్యానంగా గడిపాడు. ఆఫీసులో ఎప్పుడూ లేనిది చాలా చాలా తప్పులు చేశాడు. ఆ రోజంత ఎటు చూసినా ఆమె ముఖమే కనిపించింది. ఫైల్సు చూస్తున్నా, త లెత్తి ఫాను వంక చూస్తున్నా, ఆకాశం వంక చూస్తున్నా సుజాత నవ్వు ముఖమే ముందు గుర్తొచ్చింది. సైకిల్‌పై ఇంటి కొస్తూ రెండు మూడు యాక్సిడెంట్లు చెయ్యబోయి తప్పించాడు. ఆ రోజు బాత్‌రూంలో స్నానం చేస్తూ పాటలు పాడాడు. తోబుట్టువుల్ని చూసి చిరునవ్వు నవ్వాడు. రాత్రి చాలాసేపు నిద్ర పట్టలేదు. గాలిలో సుజాత కంఠం కోసం, నవ్వుకోసం నానా యత్నాలు చేశాడు... వినిపించినట్లే అనిపించింది... వినిపించిందా లేదా అన్న అనుమానం కూడా కలిగించింది.

మర్నాడు ఉదయం మాత్రం ఓ భయంకరమైన సమస్యతో తల్లడిల్లిపోయాడు ప్రభాకర్... మళ్ళా స్కూలు టైంకు సైకిల్ వేసుకు వెళ్ళాలా వద్దా అన్నది సమస్య. ఆలోచించి ఆలోచించి ఆలోచించి తనకు తెలియకుండానే ఆ సమయానికి అక్కడికి చేరుకున్నాడు.


అయితే అప్పటికే సుజాత పాపను స్కూల్లో వదేసి ఎదురుగా వస్తోంది. ఆశాభంగం అయ్యింది ప్రభాకర్‌కు. వేగంగా చూడనట్టు పోబోయాడు. కాని సుజాత గట్టిగా పిలిచి ఆపేసింది. అప్పుడే చూసినట్లు, నిన్నటి సంఘటన కూడా ఆ క్షణమే గుర్తొచ్చినట్లు ఎక్స్‌ప్రెషన్ ఇచ్చాడు ప్రభాకర్.

"కాస్త ముందు రావాల్సింది మీరు. మళ్ళా దాన్ని స్కూల్లో వదేశాను" అంది ఆయాసంగా.

ప్రభాకర్ తలూపి ఊర్కున్నాడు.

"రోజూ అలా ఉద్యోగానికి వెళ్ళకపోతే నేమండీ... తరువాత తనే తెలుస్తుంది కదా !"

"మొక్కై వంగనిది మానై వంగుతుందా. బలవంతంగానైనా ఓ మంచి పని చేయాలని నా అభిప్రాయం... మనం చేస్తోంది దాని మంచికే కదా..."




అతనికి స్త్రీ జాతిపై గల జుగుప్స ఈ సన్నివేశంతో మరింతగా పెరిగింది.

మరింత నిర్వికారంగా, ముభావంగా ఉండసాగాడు ప్రభాకర్.

మరి కొంతకాలం ఇలాగే ఉంటే వయస్సు కలిగించే కోరిక ఒక పక్క, స్త్రీ పట్ల ఏర్పడిన జుగుప్స మరో పక్క ప్రభాకర్‌ను తీవ్రంగా ప్రభావితం చేసేవి. ఫలితంగా అతనిలో శాడిస్టిక్ బిహేవియర్ పెరిగేది.

కాని ఈలోగా అతనికి సుజాత పరిచయం అయ్యింది.

ఓ రోజు సైకిల్‌పై ఆఫీసుకు పోతున్నాడు ప్రభాకర్. ఓ చోట ఎవరో పిలిచినట్లనిపించి చూశాడు.

ఓ అమ్మాయి...

"కాస్త హెల్ప్ చెయ్యండి ప్లీజ్" అం దా అమ్మాయి.

ఆ హెల్ప్ ఏవిటంటే స్కూలుకి వెళ్ళనని మారాం చేస్తోన్న ఓ చిన్నపిల్లను స్కూలు వరకూ ఈడ్చుకు వెళ్ళడం. ఇంటి దగ్గరనుంచి సగం దూరం వరకూ లాక్కొచ్చిందట. ఇక తనవల్ల కావడంలేదట. కాస్త సాయం పడితే ఈ రాకాసిపిల్లను స్కూల్లో మాస్టారుకి అప్పగించవచ్చునట.

ఇద్దరూ తిరిగి సైకిల్ దగ్గరకు వచ్చారు. అప్పుడు గాని ప్రభాకర్‌కు స్పృహ రాలేదు. తను ఓ అమ్మాయితో మాట్లాడేడు. అంతేకాదు- సాయం కూడా చేశాడు అంతే... ఒళ్ళంత చెమట పట్టేం తనకి గబగబా కదిలి సైకిల్ తియ్యబోయాడు.

"థాంక్సండీ..." అం దా అమ్మాయి.

బిగుసుకుపోయాడు. తల తిప్పి చూస్తే ఆమె నవ్వుతోంది. అలా ఆ నవ్వు ముఖంవంకే చూస్తుండిపోయా డో రెండు నిముషాలు.

"నా పేరు సుజాత... డిగ్రీ ఫైనలియర్ చదువుతున్నా. ఇది మా అన్నగా రమ్మాయి. ఒక్కతే కూతురని మా అన్నయ్య, వదిన దీన్ని గారం చేసి చెడగొడుతున్నారు. అందుకే నా కీ శ్రమ." నవ్వింది మళ్ళా.

మళ్ళా అతని మనసు వశం తప్పింది. ఏదో అనబోయాడు గాని మాట లన్నీ పలుచనై నీళ్ళుగా మారినట్లయింది. ఆ నీరు బయటకు రాబోగా పెదాలు బిగించి ఆనకట్ట వేశాడు.

ఆమె మళ్ళీ నవ్వింది..." యువర్ గుడ్ నేం ప్లీజ్?"

ఆమె ఒక్కొక్క నవ్వుకి ఒక్కొక్క అర్థం ఉన్నట్లు

చెళ్ళున కొట్టినట్లైంది ప్రభాకర్‌కు.

ఆ ఒక్క మాటతో ఆమె చాలా చెప్పినట్లయింది ప్రభాకర్‌కు.

ప్రభాకర్‌లో చాలా చాలా మార్పులు చాలా నిశ్శబ్దంగా జరిగిపోయాయి. మార్పులకంటే తనింతకాలం ఎదుర్కొంటున్న సంఘర్షణకు సరైన సమాధానం దొరికినట్లు అతను ఫీలయ్యాడు... గమ్యం లేని బాధకు గమ్యమే -కాదు జవాబు దొరికినట్లయింది.

తన తోబుట్టువుల్ని కూడా సుజాతలా మార్చాలి.

ఒక్కసారి ఆమె ఆక్కతని గుర్తు తెచ్చుకున్నాడు.

ఆమెతో తన తోబుట్టువుల్ని పోల్చుకున్నాడు. తండ్రి ఎదురైనా, తను ఎదురైనా స్పష్టంగా కళ్ళలోకి చూసి మాట్లాడలేని విషయం స్ఫురించిం దతనికి. ఎప్పటికైనా

వాళ్ళు ఈమెలా అంత హాయిగా మాట్లాడగలరా? అనుకున్నాడు. పెద్ద వాళ్ళిద్దరూ మానులయ్యారు. కనీసం మొక్కలాంటి జానకి నయినా వంచాలి.

ఎస్... జానకి చదువుకుంటానంది. ఏది ఏమైనా చెల్లిని చదివించాలి. ఓ క్రమపద్ధతిలో ఆలోచించి ప్రభాకర్ ఈ నిర్ణయాని కొచ్చాడు. ఆవేళ సాయంత్రం ఇంటికి రాగానే జానకిని పిలిచాడు.

"జానకీ ! చదువుకుంటానని అప్పుడు అన్నావు కదా. అనడం ఏవిటి ఏడ్చావు కూడా. చదువుకుంటావా... నిన్ను వెంటనే స్కూల్‌కి పంపిస్తాను."

జానకి జవాబు కోసం అతను ఊపిరి బిగపట్టి చూస్తున్నాడు. ఆమె జవాబుపై ఆమె భవిష్యత్తే కాదు - ప్రభాకర్ ఆలోచనా ధోరణి కూడా ఆధారపడి ఉంది. ఆమె జవాబు అతని ఆలోచనా ధోరణిని తీవ్రంగా ప్రభావితం చెయ్యబోతోంది.

అందుకే అంత టెన్షన్‌గా అడిగా డతను.

జానకి అన్న వంక తలెత్తి చూసి ఓసారి ఆవులించి, తల గోక్కుంటూ వెకిలిగా నవ్వింది.

"ఒద్దులేరా అన్నయ్యా. ఇప్పుడు మళ్ళీ చదువు, పుస్తకాలు అంటే... బోర్ బాబూ..."

మరోసారి ప్రభాకర్ మనసు విరిగిపోయింది. మరోసారి అతనికి స్త్రీ జాతిపై కసి ఉవ్వెత్తున లేచింది. మరోసారి ప్రభాకర్ మస్తిష్కం మొద్దుబారిపోయింది.

సిగ్గుతోనూ, అవమానంతోనూ అతను తలెత్తి చూశాడు.

తల్లి, అరుణ, ప్రసూన అతన్ని చూసి వెకిలిగా నవ్వుతున్నారు. హేళనగా చూస్తున్నారు. అతనికీ తల తీసేసుకోవాలన్నంత బాధ వేసింది.

బయట కొచ్చేశాడు.

ఏవిటీ ఆడవాళ్ళు... ఎలా వీళ్ళను సంస్కరించడం... తరతరాలుగా ప్రతి ఇంట్లో ప్రతి తల్లి నేర్పే ఈ అసహ్యమైన సత్తగుళ్ళ జీవితాలు ఇలా సాగవలసిందేనా... వీళ్ళు ఇలా ఉంటే మరి సుజాత లాంటి వాళ్ళు కూడా ఉన్నారు కదా... ఓ ఆకృతి, ఓ పద్ధతి లేని అష్టావక్రపు సమాజంలో ఇంత వైరుధ్యం ఎందుకుంది... ఎలా ఉంది?

సైకిల్ తీసుకోకుండా పిచ్చిగా ఆలోచిస్తూ పోతున్నా డతను.

దూరంగా ఎవర్నో చూసి హఠాత్తుగా నిలబడిపోయాడు.

సాయంత్రం అయిదు గంటలు కావస్తోంది... స్కూల్స్ అన్నీ విడిచిపెట్టారు.

పాపతో సుజాత... ఇద్దరూ చెట్టాపట్టా లేసుకొని స్కూలు నుంచి వస్తున్నారు. స్కూల్ బాగ్, టిఫెన్ కారేజ్, వాటర్ బాగ్ సుజాత పట్టుకుంది. పాప ఆమెకు ఆ రోజు విశేషాలు ఆపకుండా చెప్తోంది.

ఎంతో ఆసక్తిగా వింటోంది సుజాత.

ఆ దృశ్యం ఎంతో చక్కగా గోచరించింది ప్రభాకర్‌కు.

"అంకుల్." అరిచింది పాప... ప్రభాకర్‌ను చూసి.

సుజాత తలెత్తి చూసి చిన్నగా పలకరింపుగా నవ్వింది.

ప్రభాకర్ కూడా నవ్వాడు.

ఆమె విజయం, అతని పరాజయం అతనికి స్పష్టంగా తెలుస్తున్నాయి.

దగ్గరకు రాగానే అన్నా డతను పాపతో.

"ఏమ్మా... స్కూల్‌కి బాగా వెళుతున్నావా?"

"ఓ... అంకుల్ ! నాకు... మరేమో... ఇంగ్లీషులో ఫస్ట్ మార్క్సు వచ్చాయ్ అంకుల్."

"అలాగా... కంగ్రాట్స్ బేబీ."

"థాంక్యూ అంకుల్."

సుజాత పాప నెత్తిమీద అభిమానంగా మొట్టింది.

"ఇప్పుడు చూడండి. చక్కగా చిలకపలుకులు పల్లిస్తోంది. దీన్ని నెల రోజులు రోజూ స్కూలుకు ఈడ్చుకుపోతే గాని అలవాటు కాలేదు. ఇదిగో... ఈ గాటు... ఓసారి గట్టిగా కొరికింది కూడా..."

కుడిచేతి బొటనవేలి దగ్గర చిన్న గాటు గుర్తు.

అభిమానంగా నవ్వి అన్నాడు ప్రభాకర్...

"పాప వాళ్ళ అమ్మా నాన్నల్లాగే మీరు వదిలేయకుండా నయనో భయానో బలవంతంగా స్కూల్లో చేర్పబట్టే..."

గబుక్కున ఆపేశాడు... బుర్రలో ఏదో స్ఫురించింది... తన పరాజయానికి, తన తోబుట్టువుల అజ్ఞానానికి కారణం స్పష్టమైంది. గబుక్కున వెనక్కు తిరిగాడు.

"మిస్టర్ ప్రభాకర్... హలో..." అరిచింది సుజాత.

వేగంగా పరిగెడుతూ దూరంగా అన్నాడు గట్టిగా "థాంక్స్ సుజాతా..."

రొప్పుతూ ఇంట్లోకి వెళ్ళి గట్టిగా పిలిచాడు "జానకీ !"

జానకే కాదు- అంతా ఆశ్చర్యంగా చూశా రతని వంక. ప్రభాకర్ అంత గట్టిగా అరవటం అదే తొలిసారి.

"నువ్వు రేపట్నుంచి స్కూల్‌కి వెళుతున్నావ్. అంతే... వెళ్ళనంటే బలవంతంగానైనా తీసుకెళతాను. నా మాటకు తిరుగులేదు."

ఆగి అలుపు తీర్చుకొని ఆనందంగా, నిదానంగా అనుకున్నాడు - "థాంక్స్ సుజాతా... థాంక్స్ బేబీ..."

*

# అధికారం

## ఉపద్రష్ట సాయి

మేనేజరు గది తలుపు తెరుచుకుని బయట పడ్డ బ్రహ్మానందం మొహం పాలిపోయింది. నీరసంగా నడుస్తూ తన సీటు దగ్గరి కొచ్చి కూర్చున్నాడు. గట్టిగా ప్యూన్‌ని కేక వేసి రెండు గ్లాసులు మంచి నీళ్ళు అర్జెంటుగా తెమ్మన్నాడు. తనలో తనే మాట్లాడుకుంటున్నాడు. ఈ తతంగాన్ని గమనిస్తున్న సహ గుమాస్తాలు ఒకళ్ళ మొహాలు ఒకళ్ళు చూసుకుని మెల్లగా బ్రహ్మానందం దగ్గరికి చేరి పరామర్శిస్తున్నట్లుగా - "అసలు విషయమేమిటి?" అని అడిగారు.

బ్రహ్మానందం మాట్లాడ లేదు.

"చెప్పరా అసలేం జరిగింది, ట్రాన్స్ఫర్ చేస్తానన్నాడా?" అడిగాడు గిరీశం.

"ఛ...ఛ" అన్నాడు బ్రహ్మానందం.

"మరి...డిస్మిస్ చేస్తానన్నాడా." అడిగాడు మళ్ళీ గిరీశం.

"ఒరేయ్! నువ్వూరుకోవ్వా.....నేనేం తప్పు చేశానని నన్ను ట్రాన్స్‌ఫర్...డిస్మిస్ చేస్తాడు...." కోపంగా అన్నాడు

"మర లా జిడ్డు మొహం వేశా వెందుకూ...." అడిగాడు వీరేశలింగం.

"మరి వెయ్యక ఏం చెయ్యనురా.....నన్నానుల్లారా! పదహారేళ్ళ సర్వీసులో ఏ బాసూ న న్నిలా చులకనగా చూడలేదురా. ఆయ నింట్లో గానయి పోతే నేను ఫోను చెయ్యాలా? అప్పనంగా ఇంట్లో ఫోనుందిగా చెయ్యకూడదూ. ఆయన పెళ్ళాం కారెక్కి ఊరు తిరిగితే ఈయ నింటికి నేను టాక్సీ తీసికెళ్ళి ఎక్కించుకు రావాలా? ఏం గేటు బయటికి వచ్చి టాక్సీ ఎక్కకూడదూ-అహ.....నాకు తెలియక అడుగుతాను....ఈయన మేనేజరుగా వచ్చిం తర్వాత కంపెనీ కారును మన మెవరైనా కళ్ళారా చూశామా.....చెప్పండి. చెప్తే సిగ్గు చేటు. ఈయన్ను కంపెనీలో డ్రాప్ చేసి కారు ఇంటికి వెళ్తుంది....అమ్మగారి తిరుగుళ్ళకు. ఛ...ఛ..మనకు లేదుట్రా స్టేటస్! మొన్న...మొన్న...ఏం చేశాడో తెలుసా....అక్బర్ కాలం నాటి తోలు సంచీ ఒకటి తెచ్చి....ఇది చినిగి పోయింది...శుభ్రంగా కుట్టించి పాలిష్ చేయించి పట్రా" అన్నాడు" ఆవేశంగా బ్రహ్మానందం.

అందరూ అతని కేసి జాలిగా చూస్తూ

"ఫీలవుకురా....బాసన్నాక కొస్త ఇలాంటి పనులు చేస్తే మంచిదే కదురా....రేపు ప్రమోషన్ గట్రా వస్తుంది...అడ్జెస్టవ్వు..." అన్నారు సహ గుమాస్తాలు.

"అయ్యాను.....ఇన్నాళ్ళు. కానీ....ఆ అడిగేదేమిటో అధికారంగా, నేను ఆయనింటి నౌకరులా అడుగుతాడు. సర్వీసుకు విలువ లేదూ...ఛ...ఛ అసలు ఇప్పుడు నా కెందుకు కోపం వచ్చిందో తెలుసా, ఆయన గారి ముద్దుల కొడుకు ఫారిన్ అండర్‌వేర్ జిప్పు వూడిపోయిందట. మరో ఫారిన్ జిప్పు కుట్టించి పట్రావాల్ట. చెప్పండ్రా...ఇది సహిస్తారా?" ఆవేశంగా అన్నాడు బ్రహ్మానందం.

అందరూ మరోసారి మొహాలు చూసుకుని "టూమచ్" అన్నారు.

"మేము కూడా సహించాం గానీ సీలా కాదురా బ్రహ్మం రేపు ఆయన భార్య చీరలు కూడా ఇస్త్రీ చేసి పట్రమ్మంటాడు....జాగ్రత్త" అన్నారు.

బ్రహ్మానందం కోపం అంత బాస్ తనను అలాంటి పనులు చెయ్య మన్నందుకు కాదు. తను ఆయన పి.ఎ. అంటే పర్సనల్ అసిస్టెంటు. అంతే కానీ పర్సనల్ ఆటెండరు కాదు. అలాంటప్పుడు తనను ప్యూనులా ట్రీట్ చేస్తూ చవక బారు